

ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల మధ్య పండుగ సంబరాలు

మునిపల్లి నవంబర్ 07(ప్రజా జ్యోతి):

మండల పరిధిలోని పెద్దచెల్మెడ గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులతో కలిసి కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు దీపావళి పండుగను ఘనంగా నిర్వహించారు.

వివరాలు 2లో

సంగారెడ్డి మెదక్

ఆదివారం 08 నవంబర్ 2026 www. praja jyothi news.com పేజీలు:09

మెదక్ పట్టణ అభివృద్ధికి రూ.9.11 కోట్లతో భారీ నిధులు

- అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టిన ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ రావు

- రహదారులు, డ్రైనేజీలు, పార్కులు, జంక్షన్ల ఆధునీకరణకు ప్రాధాన్యత

- మెదక్‌ను అన్ని రంగాల్లో ఆదర్శ పట్టణంగా తీర్చిదిద్దడమే లక్ష్యం



నవంబర్ 7 మెదక్ జిల్లా బ్యూరో ప్రజాజ్యోతి:

మెదక్ పట్టణాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి, ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించడమే లక్ష్యంగా మెదక్ నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ రావు ప్రత్యేక దృష్టి సారిస్తున్నారు. ఇందులో భాగంగా శనివారం మెదక్ మున్సిపాలిటీ పరిధిలో సుమారు రూ. 9.11 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టనున్న పలు అభివృద్ధి పనులకు ఆయన శంకుస్థాపనలు చేశారు.

వివరాలు 2లో

కాంగ్రెస్ పాలనపై - ఎంపీ రఘునందన్ రావు నిప్పులు

- కుట్లు రాయి తీయని వాళ్లు.. ఏట్లో రాయి తీస్తారా?
- సింగూర్ ప్రాజెక్టు 20 టీం సి నీళ్లు వృధా వదిలారు
- డిలిమిటేషన్ ఐతే ఎన్ని పార్లమెంట్ సీట్లు ఉంటాయో జగ్గారెడ్డి తెలియదు..?
- దేశ ప్రధాని గూర్చి మాటడుతారు - రాహుల్ గాంధీ ముమ్మాటికీ ప్రధాని కారు - జగ్గారెడ్డి ఎన్ని ఎంపీ సీట్లు వస్తాయో తెలియాదు - జగ్గారెడ్డి కలలు కంటున్నారు.. సంగారెడ్డికి నీళ్లు తెచ్చే సోయి లేదా?- 18 ఎంపీ సీట్లు గెలుస్తామనడం హాస్యాస్పదం.. కాంగ్రెస్ పాలనపై తీవ్ర విమర్శలు- సంగారెడ్డి సదాశివ పేట ప్రజల నీళ్ల దాహం తీర్చండి
- అవగాహన రహిత మాటలు జగ్గారెడ్డి మానుకోవాలి - సదాశివపేట జాబ్ మేళాలో బీజేపీ ఎంపీ రఘునందన్ రావు ఘాటు వ్యాఖ్యలు



సంగారెడ్డి ప్రజా జ్యోతి ప్రతినిధి:

కాంగ్రెస్ ప్రభుత్వ పాలన, ఆ పార్టీ నాయకుల రాజకీయ ప్రకటనలపై బీజేపీ ఎంపీ రఘునందన్ రావు తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. సదాశివపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నిర్వహించిన మెగా జాబ్ మేళాలో పాల్గొన్న ఆయన కాంగ్రెస్ నాయకుల తీరుపై ఘాటైన వ్యాఖ్యలు చేశారు.

వివరాలు 2లో

ఎల్‌నినో ప్రభావాన్ని ఎదుర్కొనేందుకు పటిష్ట చర్యలు

- ఈ నెల 11వ తేదీ నుంచి గ్రామసభల ద్వారా ఎల్‌నినోపై ప్రజలకు అవగాహన కల్పించాలి- ఇందిరమ్మ ఇళ్లలో దీపావళి పండుగను ఘనంగా జరుపుకునేలా చర్యలు తీసుకోవాలి-- జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్



నవంబర్ 7 మెదక్ జిల్లా బ్యూరో ప్రజాజ్యోతి :

ఎల్‌నినో ప్రభావం వల్ల ఎదురయ్యే వాతావరణ మార్పులు, వర్షాభావ పరిస్థితులు, నీటి ఎద్దడి తదితర సమస్యలను సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పటిష్టమైన కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టర్ కార్యాలయంలో మినీ సమావేశ మందిరంలో ఎల్ నీ నో ప్రభావం దాన్ని ఎదుర్కొనే అంశాల పై సమీక్షించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ..ఈ నెల 11వ తేదీ నుంచి జిల్లాలోని అన్ని గ్రామాల్లో గ్రామసభలు నిర్వహించి, ఎల్‌నినో ప్రభావం, దాని వల్ల కలిగే పరిణామాలు, తీసుకోవాల్సిన ముందస్తు జాగ్రత్తలపై ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించాలని సూచించారు. ముఖ్యంగా నీటి సంరక్షణ, వర్షపు నీటి నిల్వ, నీటి వనరుల పరిరక్షణ, ప్రత్యామ్నాయ పంట విధానాలు తదితర అంశాలపై ప్రజలకు వివరించాలని తెలిపారు.

వివరాలు 2లో

మెదక్ పట్టణ అభివృద్ధికి రూ.9.11 కోట్లతో భారీ నిధులు

మొదటిపేజీ తరువాయి

పట్టణంలోని వివిధ వార్డుల్లో రహదారులు, సీసీ డ్రైనేజీలు, పార్కులు, జంక్షన్ల అభివృద్ధి, స్ట్రామ్ వాటర్ డ్రైనేజీ నిర్మాణం తదితర పనులకు శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ రావు మాట్లాడుతూ, మెదక్ పట్టణ అభివృద్ధి తన ప్రధాన ప్రాధాన్యతల్లో ఒకటని, ప్రజలకు అవసరమైన మౌలిక వసతులను దశలవారీగా కల్పించేందుకు ప్రభుత్వం సహకారంతో నిరంతరం కృషి చేస్తున్నట్లు తెలిపారు. పట్టణంలోని ప్రతి వార్డులో ప్రజలుఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి, వాటికి శాశ్వత పరిష్కారం చూపే విధంగా అభివృద్ధి పనులు చేపడుతున్నామని పేర్కొన్నారు.

జంక్షన్ల అభివృద్ధి, పట్టణ సుందరీకరణకు ప్రాధాన్యత

మెదక్ పట్టణంలోని ధ్యాన్ చంద్ చౌరస్తా జంక్షన్ అభివృద్ధికి ఖాణఖీ నిధుల నుంచి రూ.80 లక్షలు, అంబేద్కర్ చౌరస్తా జంక్షన్ అభివృద్ధికి రూ.50 లక్షలు కేటాయించి పనులు చేపడుతున్నారు. ఈ రెండు ప్రధాన కూడళ్లను ఆధునికంగా అభివృద్ధి చేయడం ద్వారా ట్రాఫిక్ నిర్వహణ మెరుగుపడటంతో పాటు పట్టణానికి మరింత అందం చేకూరుతుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. స్టేడియం రోడ్డులోని ధ్యాన్ చంద్ చౌరస్తా, అంబేద్కర్ చౌరస్తా అభివృద్ధి పనులు పట్టణ మౌలికసదుపాయాల మెరుగుదలకుదోహదపడతాయని తెలిపారు.

పార్కుల అభివృద్ధితో ప్రజలకు ఆహ్లాదకరమైన వాతావరణం

వార్డు 18 పరిధిలోని టీచర్స్ కాలనీ పార్కును చిల్డ్రన్ పార్క్‌గా, ప్రకృతి వనంగా అభివృద్ధి చేయడంతో పాటు అమరవీరుల స్థూపం పరిసరాలను మెరుగుపరిచేందుకు రూ.35 లక్షలు కేటాయించారు. అదేవిధంగా వార్డు 8 పరిధిలోని పాత చిల్డ్రన్ పార్క్ అభివృద్ధికి రూ.1.65 కోట్లు వెచ్చించనున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, పిల్లలకు ఆటవిడుపు ప్రదేశాలు, వృద్ధులకు విశ్రాంతి కేంద్రాలు, పట్టణ ప్రజలకు ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించేందుకు పార్కుల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు. పచ్చదనంపెంపొందించడం, పార్కులను ఆధునిక సదుపాయాలతో తీర్చిదిద్దడం తమ లక్ష్యమని పేర్కొన్నారు.



వార్డుల్లో సీసీ రోడ్లు, డ్రైనేజీ నిర్మాణ పనులు

పట్టణంలోని వివిధ వార్డుల్లో ప్రజలు ఎదుర్కొంటున్న రహదారులు, మురుగునీటి పారుదల సమస్యల పరిష్కారానికి పెద్దపీట వేశారు. వార్డు 2లోని గాంధీ చౌక్ పరిధిలో సీసీ డ్రైనేజీ, రోడ్ల నిర్మాణానికి రూ.45 లక్షలు, వార్డు 3లోని ఔసులపల్లిలో సీసీ రోడ్లు, డ్రైనేజీలకు రూ.30 లక్షలు, వార్డు 1లోని ఔరంగాబాద్ విలీన గ్రామంలో సీసీ రోడ్ల నిర్మాణానికి రూ.30 లక్షలు కేటాయించారు. వార్డు 17లోని సుభాష్ కాలనీ, అంగన్‌వాడీ పాఠశాల పరిధిలో సీసీ రోడ్ల నిర్మాణానికి రూ.40 లక్షలు, వార్డు 6లో ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి రోడ్డు నుంచి =ుదీ రోడ్డు మీదుగా సాయిబాబా గుడి వరకు రహదారి అభివృద్ధికి రూ.60 లక్షలు వెచ్చించనున్నారు. వార్డు 20లో ఫారెస్ట్ కార్యాలయం ఎదురుగా సీసీ రోడ్ల నిర్మాణానికి రూ.25 లక్షలు, వార్డు 7, 8 పరిధిలో న్యూ హైస్కూల్ ప్రాంతంలో సీసీ రోడ్లు, డ్రైనేజీల నిర్మాణానికి రూ.45 లక్షలు కేటాయించారు. వార్డు 32లో పిట్లంబేస్ రోడ్డు, హనుమాన్ టెంపుల్ పరిసరాల్లో అభివృద్ధి పనులకు రూ.20 లక్షలు కేటాయించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ప్రజలు నిత్యం ప్రయాణించే రహదారులు నాణ్యతతో నిర్మించడంతో పాటు వర్షాకాలంలో మురుగునీరు, వర్షపు నీరు నిలిచిపోకుండా డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపరుస్తామని తెలిపారు. ప్రతి కాలనీకి మెరుగైన రవాణా సౌకర్యాలు కల్పించడమే లక్ష్యమని పేర్కొన్నారు.

స్మశానవాటికల అభివృద్ధికి ప్రత్యేక నిధులు

వార్డు 19లోని బొక్కలయ్య స్మశానవాటిక అభివృద్ధికి రూ.30 లక్షలు కేటాయించారు. ఈ నిధులతో సీటింగ్ సదుపాయాలు, మొక్కల పెంపకం, మరుగుదొడ్ల నిర్మాణం తదితర పనులు చేపట్టనున్నారు. అదేవిధంగా వార్డు 14లోని నవాపేట్ ప్రాంతంలో =ుదీ ప్రధాన రహదారి నుంచి ఎల్ ఐ సి కార్యాలయం మీదుగా గిద్దకట్ట స్మశానవాటిక వరకు సీసీ రోడ్డు నిర్మాణానికి రూ.90 లక్షలు కేటాయించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, స్మశానవాటికలు కూడా పట్టణ మౌలిక సదుపాయాల్లో ముఖ్యమైన భాగమని, ప్రజలకు అవసరమైన కనీస సౌకర్యాలు కల్పించడంలో ఎలాంటి నిర్లక్ష్యం ఉండకూడదని తెలిపారు. అన్ని వర్గాల ప్రజలకు గౌరవప్రదమైన వసతులు అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు.

స్ట్రామ్ వాటర్ డ్రైనేజీ నిర్మాణంతో వర్షపు నీటి సమస్యకు పరిష్కారం

వార్డు 10 పరిధిలోని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల నుంచి ఏం ఎన్ ఆర్ కెనాల్ వరకు స్ట్రామ్ వాటర్ డ్రైనేజీ నిర్మాణానికి ప్రాధాన్యతనిచ్చారు. ఈ పనులను రెండు దశల్లో చేపట్టనున్నారు. ఫేజ్-× పనులకు రూ.63.50 లక్షలు, ఫేజ్-××× పనులకు రూ.42.50 లక్షలు కేటాయించారు. వర్షాకాలంలో భారీ వర్షాల కారణంగా రోడ్లపై నీరు నిలవడం, కాలనీల్లోకి వర్షపు నీరు చేరడం వంటి సమస్యలను తగ్గించేందుకు స్ట్రామ్ వాటర్ డ్రైనేజీ నిర్మాణం ఎంతో ఉపయోగపడుతుందని ఎమ్మెల్యే తెలిపారు. పట్టణంలో శాస్త్రీయమైన డ్రైనేజీ వ్యవస్థను ఏర్పాటు చేయడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని చెప్పారు.

వార్డు 15లో రూ.60 లక్షలతో డ్రైనేజీలు, రోడ్లు

వార్డు 15 పరిధిలోని పలు ప్రాంతాల్లో సీసీ డ్రైనేజీలు, స్లాబ్‌లు, సీసీ రోడ్ల నిర్మాణ పనులకు రూ.60 లక్షల నిధులు కేటాయించారు. ఈ పనుల ద్వారా స్థానిక ప్రజలకు మెరుగైన రహదారి సౌకర్యాలతో పాటు మురుగునీటి పారుదల సమస్యలకు పరిష్కారం లభించనుంది.

కాంగ్రెస్ పాలనపై ఎంపీ రఘునందన్ రావు నిప్పులు

మొదటిపేజీ తరువాయి



"కుట్లు రాయి తీయని వాళ్లు.. ఏట్లో రాయి తీస్తారా?" అంటూ కాంగ్రెస్ నాయకుల హామీలను ప్రశ్నించారు. జగ్గారెడ్డి రాజకీయంగా ఎన్నో కలలు కంటున్నారని విమర్శించారు. పాలించే బర్రెకు సంగారెడ్డికి తాగునీళ్లు తీసుకురావాలనే సోయి లేదా? అని ప్రశ్నిన్నారు. గాంధీ భవన్ లో కూర్చొని అవగాహన లేకుండా జగ్గారెడ్డి మాటలు అమాకోవాలని సూచించారు. సింగూర్ ప్రాజెక్టు నుంచి 20 టి ఎం సి ల నీరు వృధ వదిలేస్తే సోయి లేని జగ్గారెడ్డి నేడు అర్థ రహిత మాటలు మాట్లాడు తున్నారని పేర్కొన్నారు. డిలిమిటేషన్ ఎంపీ సీట్లు ఎన్ని ఉశీటాయో ఉంటాయో కూడా అతనికి తెలియదన్నారు. 18 ఎంపీ సీట్లు గెలిచి రాహుల్ గాంధీ ప్రధాని చేస్తారాట. జగ్గారెడ్డి మాటలకు జనం నవ్వు కొశీట్టున్నారన్నారు. నరేశీద్ర మోదీ గూర్చి మాట్లాడే స్తాయి జగ్గారెడ్డి లేదని స్పష్టం చేశారు. అధికార ప్రభుత్వం లో అన్ని ఆగం ఆగం చేతలే ఉన్నాయని కాంగ్రెస్ పార్టీ కి జనం ఊసురు ముట్టక తప్పదన్నారు. నియోజకవర్గ ప్రజలసమస్యలు తీర్చటంలో జగ్గారెడ్డి పూర్తిగా విఫలం ఐ య్యారనిపేర్కొన్నారు.

స్థానిక ప్రజల నీటి సమస్యపై తీర్చాలానే కనిసా సోయి లేని కాంగ్రెస్ నాయకత్వాన్ని నిలదీశారు.

రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ రాజకీయ భవిష్యత్తుపై కూడా రఘునందన్ రావు ఘాటు వ్యాఖ్యలు చేశారు. రాబోయే రోజుల్లో రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ కనుమరుగయ్యే పరిస్థితి తప్పదని వ్యాఖ్యానించారు. రాష్ట్రంలో 18 ఎంపీ స్థానాలు గెలుస్తామని కాంగ్రెస్ నాయకులు చెప్పుకోవడం హాస్యాస్పదమని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ పాలనపై రాష్ట్ర ప్రజల్లో అసంతృప్తి పెరుగుతోందని, కాంగ్రెస్‌ను అధికార పీఠం నుంచి దించేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని ఆయన వ్యాఖ్యానించారు. మెగా జాబ్ మేళా వేదికగా యువతకు ఉద్యోగ అవకాశాల కల్పన అంశంతో పాటు రాష్ట్ర రాజకీయాలపై ఎంపీ చేసిన వ్యాఖ్యలు రాజకీయంగా చర్చనీయాంశంగా మారాయి.

ఎల్‌నినో ప్రభావాన్ని ఎదుర్కొనేందుకు పటిష్ట చర్యలు

మొదటిపేజీ తరువాయి

గ్రామస్థాయిలో ప్రజాప్రతిని

ధులు, సంబంధిత శాఖల అధికారులు, గ్రామ కార్యదర్శులు సమన్వయంతో పనిచేస్తూ ఎల్‌నినో ప్రభావాన్ని తగ్గించేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఇందిరమ్మ ఇళ్లలో దీపావళి పండుగ ఘనంగా జరగాలిప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా ఇళ్లు నిర్మించుకుంటున్న లబ్ధిదారుల కుటుంబాల్లో దీపావళి పండుగ సంతోషంగా జరగాలని కలెక్టర్ ఆకాంక్షించారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పురోగతిని అధికారులు నిరంతరం పర్యవేక్షిస్తూ, అర్హులైన లబ్ధిదారులకు అవసరమైన సహకారం అందించాలని సూచించారు. పండుగ సందర్భంగా ప్రతి కుటుంబంలో ఆనందం వెల్లివిరిసేలా అధికారులు క్షేత్రస్థాయిలో ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని తెలిపారు. ప్రజల సంక్షేమం, పర్యావరణ పరిరక్షణ, ప్రభుత్వ పథకాల సమర్థవంతమైన అమలే లక్ష్యంగా అన్ని శాఖల అధికారులుబాధ్యతాయుతంగా పనిచేయాలని జిల్లా కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ నగేష్, జెడ్పీ సీఈవో ఎల్లయ్య, డిఆర్డిఓ శ్రీనివాసరావు, జిల్లా పంచాయతీ రాజ్ శాఖ అధికారి యాదయ్య, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి దేవ్ కుమార్, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల మధ్య పండుగ సంబరాలు

మొదటిపేజీ తరువాయి

ఈ సందర్భంగా లబ్ధిదారుల ఇళ్ల వద్దకు చేరుకున్న నాయకులు వారితో కలిసి పండుగ వేడుకల్లో పాల్గొని, దీపావళి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాయికోడ్ ఏఎంసీ చైర్మన్ ఎం. సుధాకర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మునిపల్లి మండల అధ్యక్షుడు సతీష్ కుమార్, మాజీ ఎంపీపీ రాంరెడ్డి పటేల్, పెద్దచెల్మెడ గ్రామ సర్పంచ్ రాధాబాయి జోషి, హౌసింగ్ పీడీ చలపతిరావు, ఎంపీడీవో అంజయ్య, ఏఈ హిమాన్షు, పంచాయతీ కార్యదర్శి వాణి, ఉపసర్పంచ్ ఇబ్రహీం, ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా పేద, మధ్యతరగతి కుటుంబాల సొంతింటి కల నెరవేరుతోందని అన్నారు. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తోందని పేర్కొన్నారు. పండుగలు ప్రజల జీవితాల్లో సంతోషం, వెలుగులు నింపాలని ఆకాంక్షించారు. ప్రజలతో కలిసి పండుగలు జరుపుకోవడం వల్ల ఆత్మీయత, సోదరభావం, సామాజిక ఐక్యత మరింత బలపడతాయని తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులతో కలిసి నాయకులు దీపావళి వేడుకల్లో పాల్గొనడంతో పెద్దచెల్మెడ గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది.

జిల్లా ప్రజలందరికీ దీపావళి శుభాకాంక్షలు

- కలెక్టర్ ప్రతిమా సింగ్

నవంబర్ 6 మెదక్ జిల్లా బ్యూరో ప్రజాజ్యోతి :



జిల్లా ప్రజలందరికీ జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ దీపావళి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. చెడుపై మంచి సాధించిన విజయానికి, చీకటిపై వెలుగు సాధించిన విజయానికి ప్రతీకగా జరుపుకునే దీపావళి పండుగ ప్రతి ఒక్కరి జీవితాల్లో నూతన వెలుగులు నింపాలని ఆకాంక్షించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ దీపావళి పండుగను ప్రజలందరూ ఆనందోత్సాహాలతో, శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలని సూచించారు.పర్యావరణ పరిరక్షణను దృష్టిలో ఉంచుకొని అధిక శబ్దం, వాయు కాలుష్యానికి కారణమయ్యే టపాసులకు దూరంగా ఉండాలని సూచించారు. ముఖ్యంగా చిన్నారులు టపాసులు కాల్చే సమయంలో తల్లిదండ్రులు, పెద్దలు తప్పనిసరిగా పర్యవేక్షించాలని, తగిన జాగ్రత్తలు పాటిస్తూ ప్రమాదాలకు తావులేకుండా చూసుకోవాలని తెలిపారు.దీపావళి పర్వదినం జిల్లా ప్రజలందరి ఇళ్లలో సిరిసంపదలు, ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు వెల్లివిరియాలని, ప్రతి కుటుంబం అభివృద్ధి పథంలో ముందుకు సాగాలని కలెక్టర్ ఆకాంక్షించారు.

మెదక్ జిల్లాను కరువు జిల్లాగా ప్రకటించి, ప్రత్యేక ప్యాకేజి ఇవ్వాలి

- జిల్లాలో కొనుకోలు కేంద్రాలు వెంటనే ఏర్పాటు చెయ్యాలి.

- సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు ఎం. అడివయ్య.

నవంబర్ 7 మెదక్ జిల్లా బ్యూరో ప్రజాజ్యోతి :



మెదక్ జిల్లాలోనీ ఒకే మండలం మనోహరాబాద్ మండలంలో ని కరువు మండలంగా ప్రకటిస్తూ మిగతా మండలాలు కరువు లేదనడం ప్రభుత్వానికి తాగదని సిపిఎం రాష్ట్ర పార్టీ సభ్యులు ఎం. అడివయ్య అన్నారు. శనివారం మెదక్ కేవల్ కిషన్ భవనంలో సిపిఎం మెదక్ జిల్లా కమిటీ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో 21మండలాలు ఉన్నాయని పూర్తిగా వర్షాలు లేక పంటపొలాలు ఎండిపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. రెవెన్యూ అధికారులు పూర్తి స్థాయిలో సర్వే చేయకుండా ఓకే మండలం కరువు మండలంగా ప్రకటించడం సిగ్గుచ్చేట్టన్నారు. వెంటనే ప్రభుత్వం 21 మండలాలను కరువుగా ప్రకటిస్తూ ప్రత్యేక ప్యాకేజి ఇవ్వాలని డిమాండ్ చేశారు. వర్షాలు లేకున్నా పంటలు ఇబ్బందులలో ఉన్న కోతలు కోసిన వరి ధాన్యం కోనేనాధుడు లేక రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు అడపాదడపా జిల్లాలో అక్కడక్కడ కొనుగోలు కేంద్రాలు ప్రారంభించి చేతులు దులుపున్నారని మండిపడరు. జిల్లాలో అవసరమానైనా కొనుగోలు కేంద్రాలు వెంటనే ప్రారంభించాలని డిమాండ్ చేశారు లేనిపక్షంలో సిపిఎం మెదక్ జిల్లా వ్యాప్తంగా పెద్ద ఎత్తున్న రైతులతో ఆందోళనలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమం లో సిపిఎం జిల్లా కార్యదర్శి కె. నర్సమ్మ, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఏ. మల్లేశం, బాలమణి, కె. మల్లేశం, జిల్లా కార్యవర్గ సభ్యులు కడారి నాగరాజు, భాగయ్య, డి. మల్లేశం పాల్గొన్నారు.

శనీశ్వర స్వామికి ప్రత్యేక పూజలు శని త్రయోదశి సందర్భంగా తైలాభిషేకం

జహీరాబాద్, నవంబర్ 07(ప్రజా జ్యోతి న్యూస్)



మండలం బర్దిపూర్ దత్తగిరి క్షేత్రంలోని శ్రీ శని ఘాట్ శని త్రయోదశి సందర్భంగా శనివారం శ్రీ శనీశ్వర స్వామి వారికి ప్రత్యేక పూజలు, తైలాభి షేకం నిర్వ హించారు. వేదమంత్రాల నడుమ స్వామి వారికి పూజా కార్యక్రమాలు నిర్వహించి భక్తులు భక్తిశ్రద్ధలతో మొక్కులు చెల్లించు కున్నారు. ఆశ్రమ పీఠాధిపతి అవదూత గిరి మహారాజ్ విచ్చేసిన భక్తులకు ఆశీర్వదించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు హన్మంత రావు పాటిల్, నాయకులు వేణుగోపాల్ రెడ్డి ,కాంట్రాక్టర్ రాజు పటేల్ (గాణగాపూర్), కర్ణాటక రాష్ట్రంలోని గాణగా పూర్ మాజీ సర్పంచ్ లక్ష్మణ్, సిద్దు, దత్తు సంతోష్, శంకర్ రాములు వెంకట్ రెడ్డి అంజన్న తదితరులు పాల్గొన్నారు.

కమ్యూనిటీ సోక్‌పిట్ల నిర్మాణం ప్రారంభించిన సర్పంచ్

నిర్మాణ పనుల నాణ్యతపై ప్రత్యేక దృష్టి సారించిన సర్పంచ్ చంద్రం కృష్ణ గౌడ్

నవంబర్ 07 కౌడిపల్లి ప్రజా జ్యోతి :-

మండల కేంద్రమైన కౌడిపల్లి గ్రామంలో భూగర్భ జలాల పరిరక్షణ, మురుగునీటి నిర్వహణతో పాటు గ్రామ పారిశుద్ధ్యాన్ని మెరుగుపరిచే లక్ష్యంతో 11 కమ్యూనిటీ సోక్‌పిట్ల నిర్మాణ పనులు చేపట్టారు. ఈ పనులలో భాగంగా నిర్మాణ ప్రాంతాలను గ్రామ సర్పంచ్ చంద్రం కృష్ణ గౌడ్ సందర్శించి పనుల పురోగతిని, నిర్మాణ నాణ్యతను క్షేత్రస్థాయిలో పరిశీలించారు.ఈ సందర్భంగా ఎడీ-+ =ూవీ + సిబ్బందికి పలు సూచనలు చేశారు. ప్రభుత్వ మార్గదర్శకాలు, నిబంధనలు పాటిస్తూ నిర్దేశిత ప్రమాణాలకు అనుగుణంగా నాణ్యమైన పనులు చేపట్టాలని ఆదేశించారు. నిర్మాణంలో ఎలాంటి నిర్లక్ష్యానికి తావివ్వకుండా పనులను నిర్ణీత ప్రమాణాలతో పూర్తి చేయాలని సూచించారు.అనంతరం సర్పంచ్ చంద్రం కృష్ణ గౌడ్ మాట్లాడుతూ.. కమ్యూనిటీ సోక్‌పిట్ల నిర్మాణంతో మురుగునీరు భూమిలోకి ఇంకి భూగర్భ జలాల మట్టం పెరగడానికి అవకాశం ఉంటుందని తెలిపారు. గ్రామంలోని బహిరంగ ప్రదేశాల్లో మురుగునీరు నిల్వ ఉండకుండా అరికట్టడంతో పాటు దోమలు, కీటకాల వ్యాప్తిని నియంత్రించి మలేరియా, డెంగ్యూ వంటి వ్యాధుల నివారణకు ఇవి దోహదపడతాయని పేర్కొన్నారు.కౌడిపల్లి గ్రామాన్ని పరిశుభ్రతకు, ఆరోగ్యకరమైన వాతావరణానికి ఆదర్శంగా నిలిపేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. ఇందులో భాగంగా ప్రభుత్వ పాఠశాలలు, విద్యాసంస్థలు, ప్రభుత్వ కార్యాలయాల పరిధిలో అవసరమైన చోట సోక్‌పిట్ల నిర్మాణాలు చేపట్టి వర్షపు నీరు, మురుగునీటి సమర్థ నిర్వహణకు చర్యలు తీసుకుంటామని వెల్లడించారు. గ్రామాభివృద్ధితో పాటు పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యతనిస్తూ ప్రభుత్వ లక్ష్యాలను సాధించేందుకు కృషి చేస్తామని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి నగేష్ కుమార్, కారోబార్ ఎల్లం, ఎడీ-+ =ూవీ + సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





శని త్రయోదశి సందర్భంగా వెల్మకన్న శనీశ్వర ఆలయంలో చంద్రం కృష్ణ గౌడ్ దంపతుల ప్రత్యేక పూజలు

కౌడిపల్లి ప్రజా జ్యోతి 07:-



కౌడిపల్లి మండల పరిధిలోని వెల్మకన్న గ్రామంలోని శ్రీ శనీశ్వర ఆలయంలో శనివారం శని త్రయోదశి పర్వదినాన్నిబి పురస్కరించుకొని జిల్లా సర్పంచుల ఫోరం ఉపాధ్యక్షుడు, కౌడిపల్లి మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడు, కౌడిపల్లి గ్రామ సర్పంచ్ చంద్రం కృష్ణ గౌడ్ దంపతులు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో స్వామి వారికి ప్రత్యేక పూజలతో పాటు తైలాభిషేకం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. అనంతరం ఆలయ పూజారి ఉమా శర్మ వేదమంత్రాల నడుమ పూజా కార్యక్రమాలను నిర్వహించి, చంద్రం కృష్ణ గౌడ్ దంపతులకు తీర్థప్రసాదాలు అందజేసి వేద ఆశీర్వచనం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రాగుల భూమయ్య పటేల్ దంపతులు పాల్గొని స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. శని త్రయోదశి సందర్భంగా ఆలయంలో భక్తుల రద్దీ నెలకొంది.

కొల్చారం మండల ప్రజలందరికీ దీపావళి పండుగ శుభాకాంక్షలు

- కొల్చారం తాసిల్దార్ శ్రీనివాస్ చారి.....

కొల్చారం, నవంబర్ 07

(ప్రజా జ్యోతి)



చెడుపై మంచి సాధించిన విజయానికి, చీకటిపై వెలుగు సాధించిన విజయానికి ప్రతీకగా జరుపుకునే దీపావళి పండుగ ప్రతి ఒక్కరి జీవితాల్లో నూతన వెలుగులు నింపాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా కొల్చారం తాసిల్దార్ శ్రీనివాస్ చారి మాట్లాడుతూ దీపావళి పండుగను ప్రజలందరూ ఆనందోత్సాహాలతో, శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలని సూచించారు. పర్యావరణ పరిరక్షణను దృష్టిలో ఉంచుకొని అధిక శబ్దం, వాయు కాలుష్యానికి కారణమయ్యే టపాసులకు దూరంగా ఉండాలని సూచించారు. ముఖ్యంగా చిన్నారులు టపాసులు కాల్చే సమయంలో తల్లిదండ్రులు, పెద్దలు తప్పనిసరిగా పర్యవేక్షించాలని, తగిన జాగ్రత్తలు పాటిస్తూ ప్రమాదాలకు తావులేకుండా చూసుకోవాలని తెలిపారు. దీపావళి పర్వదినం పురస్కరించుకొని కొల్చారం మండలం అధికారులకు, ప్రజా ప్రతినిధులకు, కొల్చారం మండలం పాత్రికేయులకు, ప్రజలందరి ఇళ్లలో సిరిసంపదలు, ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు వెల్లివిరియాలని, ప్రతి కుటుంబం అభివృద్ధి పథంలో ముందుకు సాగాలని తాసిల్దార్ శ్రీనివాస్ చారి ఆకాంక్షించారు.

మాంస విక్రయ దుకాణాల్లో పరిశుభ్రత పాటించాలి

మటన్,చికెన్ దుకాణాలను పరిశీలించిన పశువైద్యాధికారి,సర్పంచ్ వెంకటేశ్వర్

శివ్వంపేట ప్రజాజ్యోతి నవంబర్ 07:

శివ్వంపేట మండల కేంద్రంలోని మటన్,చికెన్ విక్రయ దుకాణాలను పశువైద్యాధికారి ఇన్‌చార్జి డాక్టర్ ఫాతిమా,గ్రామ సర్పంచ్ రాజిపేట వెంకటేశ్వర్ సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా దుకాణాల్లో పరిశుభ్రత,పారిశుద్ధ్య పరిస్థితులను క్షుణ్ణంగా పరిశీలించారు.ప్రజలకు విక్రయిస్తున్న మాంసం నాణ్యత,ఆరోగ్య భద్రతకు సంబంధించిన అంశాలపై ఆరా తీశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాంసం విక్రయదారులు దుకాణాలతో పాటు పరిసర ప్రాంతాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు.మాంసం విక్రయించే సమయంలో తప్పనిసరిగా పరిశుభ్రత ప్రమాణాలు పాటించాలని, ప్రజల ఆరోగ్యానికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా





తగిన జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు.నిబంధనలకు అనుగుణంగా వ్యాపారాలు నిర్వహిస్తూ వినియోగదారులకు నాణ్యమైన, ఆరోగ్యకరమైన మాంసాన్ని అందించాలని సూచించారు.గ్రామంలో పారిశుద్ధ్య పరిరక్షణకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ రాజిపేట వెంకటేశ్వర్, పాలకవర్గ సభ్యులు,పంచాయతీ కార్యదర్శి రమాదేవి,గ్రామశాఖ అధ్యక్షుడు ముద్దగాళ్ల లక్ష్మీనరసయ్య,వార్డు సభ్యులు కామలయ్యగారి మాళేశ్వరి నర్సింహులు తదితరులు పాల్గొన్నారు.

తప్పనిసరిగా నాలా కన్వర్షన్ చేసుకోవాలి

- భవిష్యత్తులో ఎలాంటి ప్రాబ్లం ఉండదు

- తాసిల్దార్ శ్రీనివాస చారి



నవంబర్7 మెదక్ జిల్లా బ్యూరో ప్రజాజ్యోతి :

మెదక్ జిల్లాకు కొల్చారం మండలం వ్యాప్తంగా అలాగేపడుపాయల ఏరియాలో పలువురు 100 గజాలు 200 గజాల వ్యవసాయ భూమిని నివాస గృహాల నిమిత్తం కొనుగోలు చేయడం జరిగిందని ప్రతి ఒక్కరు కూడా భవిష్యత్తులో ఇబ్బందులు తలెత్తకుండా ఉండాలంటే ప్రతి ఒక్కరు కూడా తప్పనిసరిగా నాలా కన్వెన్షన్ చేసుకొని గ్రామపంచాయతీ ద్వారా అనుమతులు తీసుకొని కమర్షియల్ వాడటానికి వినియోగించుకోవాలని స్థానిక తహసిల్దార్ శ్రీనివాస్ చారి ఒక పట్టణంలో పేర్కొన్నారు. తెలంగాణ వ్యాప్తంగా రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు మన కొల్చారం మండలంలో కూడా ప్రతి గ్రామంలో వ్యవసాయ భూములను కొని చాలామంది వ్యాపారాలు నిర్వహించుకోవడానికి నాలా కన్వెన్షన్ చేసిన అనంతరమే గ్రామ పంచాయతీ ద్వారా అనుమతి లభిస్తుందని ప్రతి ఒక్కరు కూడా ఈ అవకాశాలు వినియోగించుకోవాలని రాబోయే రోజుల్లో ఇప్పుడు తక్కువగా ఉన్నటువంటి రుసుము పదిరెట్లు పెరిగే అవకాశాలు ఉన్నాయని ఈ విషయాన్ని దృష్టిలో పెట్టుకొని ప్రతి ఒక్కరు తాముకున్నటువంటి ప్లాట్లను నాలా కాన్వర్షన్ చేసుకోవాల్సిన బాధ్యత వారికి ఉందని లేనియెడల రాబోయే రోజుల్లో ప్రభుత్వ విధానాలు మారే అవకాశాలు ఉన్నాయని ఇప్పుడు ఉన్నంత సులువుగా అప్పుడు నాలా కన్వర్షన్ జరగకపోవచ్చు అని స్థానిక తహసిల్దార్ శ్రీనివాస్ చారి మీడియాతో తెలిపారు. ఈ సందర్భంగా మండల అభివృద్ధి అధికారి ఉన్నిసా బేగం, ఎం పి ఓ, పలువురు పంచాయతీ కార్యదర్శులు పాల్గొనడం జరిగింది.

రాష్ట్రస్థాయి ఖోఖో పోటీలకు కృష్ణాపూర్ విద్యార్థినులు

ఎంపిక. పి ఈ టీ రాములు

- ఉమ్మడి జిల్లా స్థాయి పోటీల్లో ప్రతిభ చాటి రాష్ట్రస్థాయి పోటీలకు అర్హత

కల్వేర్, నవంబర్ 7, ప్రజాజ్యోతి:

సంగారెడ్డి జిల్లా కల్వేర్ మండలంలోని కృష్ణాపూర్ ఉన్నత పాఠశాల విద్యార్థినులు ఖోఖో క్రీడల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. సిద్దిపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానంలో నిర్వహించిన ఉమ్మడి జిల్లా స్థాయి ఎస్జీఎఫ్ ఖోఖో పోటీల్లో సంగారెడ్డి జిల్లా జట్టుకు ప్రాతినిధ్యం వహించిన కృష్ణాపూర్ ఉన్నత పాఠశాల విద్యార్థినులు సీహెచ్ హరిత, డి. శివాత్మిక ప్రతిభ చాటారు.అండర్-17 విభాగంలో సీహెచ్ హరిత, అండర్-14 విభాగంలో డి. శివాత్మిక అత్యుత్తమ ఆటతీరును ప్రదర్శించి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. హరిత మేడ్చల్ జిల్లా మల్కాజిగిరిలో, శివాత్మిక వికారాబాద్‌లో నిర్వహించనున్న రాష్ట్రస్థాయి ఖోఖో పోటీల్లో పాల్గొననున్నారు.రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థినులను, వారికి శిక్షణ అందించిన పీఈటీ రాములును పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం అభినందించారు. భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించి పాఠశాలకు, గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.



మెదక్ టూరిజం పై సమగ్ర ప్రణాళిక

మూడవ విడత టూరిజం అభివృద్ధి కమిటీ సమావేశంలో

- కలెక్టర్ కలెక్టర్ ప్రతిమా సింగ్



నవంబర్ 7 మెదక్ జిల్లా బ్యూరో ప్రజాజ్యోతి:

మెదక్ జిల్లా టూరిజం పై సమగ్ర ప్రణాళికలు చేసి టూరిజం అభివృద్ధికి కృషి చేయాలని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ అన్నారు. శనివారం కలెక్టరేట్లోని మినీ సమావేశ మందిరంలో జిల్లా మూడవ రెండో విడత అభివృద్ధి కమిటీ సమావేశం కమిటీ సభ్యులతో అధికారులతో సమావేశం నిర్వహించారు.ముందుగా గతంలో మొదటి, రెండవ విడత టూరిజం అభివృద్ధి కమిటీ సమావేశంలో చర్చించిన అంశాలు తీసుకున్న తుది నిర్ణయాలపై సమగ్రంగా వివరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. టూరిజం



పై సమగ్రమైన ప్రణాళికతో ముందుకు వెళ్లాలని, మూడవ విడత టూరిజం అభివృద్ధి కమిటీ సమావేశం నిర్వహించడం జరిగిందన్నారు. ఈ టూరిజం అభివృద్ధి కమిటీ సమావేశంలో కమిటీ సభ్యులు సలహాలు సూచనలు తీసుకుంటూ మెదక్ పర్యాటక శోభ సంతరించుకునేలా ప్రణాళిక బద్ధంగా ప్రణాళికలు చేయాలన్నారు.మెదక్ జిల్లా టూరిజం పై సోషల్ మీడియాలో విస్తృతంగా ప్రచారం చేయాలన్నారు.ఖిల్లా దగ్గర బారికేడింగ్ ఏర్పాటు చేసి,టికెట్ కౌంటర్, గైడ్ , సెక్యూరిటీ నిరంతరం అందుబాటులో ఉండాలన్నారు.ఏడుపాయల ఆలయ కాటేజీల కోసం భూ పరిశీలన చేయాలన్నారు.మెదక్ ఖిల్లా దగ్గర సోలార్ లైటింగ్ ఏర్పాటు చేసి సాయంత్రం వేళలలో పర్యాటకులకు కనువిందు చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో టూరిజం అదనపు కలెక్టర్ నగేష్, టూరిజం అభివృద్ధి అధికారి జెడ్పిసిఓ ఎల్లయ్య, టూరిజం కార్పొరేషన్ డి.ఈ శ్రీశైలం,డి పి ఆర్ వో రామచంద్ర రాజు,ఈ డియం సందీప్,ఏడుపాయల ఈ వో వీరేశం మున్సిపల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

కార్యకర్తలపై దౌర్జన్యాలు చేస్తే సహించేది లేదు..

బాధిత కుటుంబానికి అండగా ఉంటాం -- ఎమ్మెల్యే చింతా ప్రభాకర్

- బీఆర్ఎస్ సీనియర్ కార్యకర్త కూరాకుల సంతోష్ కుమార్ కుటుంబానికి ఎమ్మెల్యే పరామర్శ.. ధైర్యం, భరోసా

సంగారెడ్డి ప్రజా జ్యోతి ప్రతినిధి:

సదాశివపేట మండలం సూరారం గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ సీనియర్ కార్యకర్త కూరాకుల సంతోష్ కుమార్ ఇంటికి వెళ్లి కాంగ్రెస్ పార్టీకి చెందిన గ్రామ సర్పంచ్ దుర్భాషలాడుతూ, చంపేస్తానని బెదిరించడంతో భయాందోళనకు గురైన బాధిత కుటుంబాన్ని సంగారెడ్డి శాసనసభ్యులు చింతా ప్రభాకర్ గారు పరామర్శించారు.ఈ ఘటనపై వివరాలు తెలుసుకున్న ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ సూరారం గ్రామానికి వెళ్లి సంతోష్ కుమార్‌తో పాటు ఆయన కుటుంబ సభ్యులను కలిసి ధైర్యం చెప్పారు. ఎవరూ భయపడాల్సిన అవసరం లేదని, పార్టీ అండగా ఉంటుందని భరోసా కల్పించారు.రాజకీయ కక్షలతో వ్యక్తిగత దాడులకు దిగడం, కుటుంబ సభ్యులను భయభ్రాంతులకు గురిచేయడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని ఎమ్మెల్యే పేర్కొన్నారు. రాజకీయాలు ప్రజాస్వామ్యబద్ధంగా ఉండాలి తప్ప, బెదిరింపులు, దౌర్జన్యాలకు తావుండకూడదని స్పష్టం చేశారు. కార్యకర్తల ఆత్మగౌరవానికి భంగం కలిగించే చర్యలను సహించేది లేదు అన్నారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట మండల పార్టీ అధ్యక్షులు పెద్దగొల్ల





ఆంజనేయులు, రాష్ట్ర ఎరుకల సంఘం ప్రధాన కార్యదర్శి గోపాల్, మాజీ మండల పార్టీ అధ్యక్షులు సత్యనారాయణ యాదవ్, గొల్లగూడెం సర్పంచ్ మునిగే నవీన్, కౌన్సిలర్ కలియముద్దీన్, మాజీ ఎంపీటీసీ శివకుమార్, మండల యువత అధ్యక్షులు నరేష్ గౌడ్, మైనార్టీ అధ్యక్షులు నిజాముద్దీన్, ఎస్టీ సెల్ అధ్యక్షుడు పాండు నాయక్, మాజీ సర్పంచ్ సలావుద్దీన్, శ్రీహరి, నాయకులు రమేష్, రాందాస్, రాజు గౌడ్, భిక్షపతి, యూసుఫ్, మనోహర్, నజీర్ పటేల్, సర్వేశ్వర్, మల్లేశం, బందెయ్య, ఇలియాస్, కమురుద్దీన్, అలీముద్దీన్, తుల్జయ తదితరులు పాల్గొన్నారు.

టైర్ల పరిశ్రమల ఇష్టారాజ్యం.. అధికారుల పర్యవేక్షణ ఏది?

- భద్రతా ప్రమాణాలు గాలికి.. ఓవర్‌లోడ్‌తో రోడ్లపై పాత టైర్ల లారీలు!

- దుర్వాసనతో గ్రామస్తులకు నరకయాతన..

- తాగునీరు, సాగునీరు, రహదారులకూ తప్పని ఇబ్బందులు!

- పొల్యూషన్ అధికారుల తనిఖీలు ఏవి? - ప్రజల సమస్యలు పట్టించుకునే వారేరి?





కొండాపూర్ ప్రజా జ్యోతి

మండలంలోని ఎదురుగూడెం, మల్లేపల్లి గ్రామాల సమీపంలో కొనసాగుతున్న రీసైక్లింగ్ టైర్ల పరిశ్రమల నిర్వహణ తీరుపై గ్రామ ప్రజల్లో తీవ్ర ఆందోళన వ్యక్తమవుతోంది. పరిశ్రమల నుంచి వెలువడుతున్న దుర్వాసన, కాలుష్య సమస్యలతో పాటు పరిశ్రమలకు పాత టైర్లను తరలిస్తున్న భారీ లారీల రాకపోకలు గ్రామీణ రహదారులపై తీవ్ర ప్రభావం చూపుతున్నాయని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పరిశ్రమల యాజమాన్యాలు కనీస భద్రతా ప్రమాణాలు పాటించకుండా, నిబంధనలకు విరుద్ధంగా అధిక లోడుతో లారీలలో పాత టైర్లను తరలిస్తున్నా సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.శనివారం ఉదయం 8.30 గంటల ప్రాంతంలో భారీగా పాత టైర్లను నింపుకొని వెళ్తున్న లారీ స్థానికుల దృష్టిని ఆకర్షించింది. లారీలో సామర్థ్యానికి మించి టైర్లను నింపడంతో పాటు ఎలాంటి పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు లేకుండా రహదారిపై ప్రయాణించడం ప్రమాదాలకు ఆహ్వానం పలుకుతున్నట్లుగా ఉందని ప్రజలు ఆందోళన చెందుతున్నారు. ముఖ్యంగా ఉదయం, సాయంత్రం వేళల్లో పాఠశాల విద్యార్థులు, రైతులు, ద్విచక్ర వాహనదారులు ఇదే రహదారిపై రాకపోకలు సాగిస్తుంటారు. ఇలాంటి సమయంలో భారీ వాహనాలు అదుపుతప్పినా, టైర్లు జారిపడినా ప్రాణనష్టం జరిగే ప్రమాదం ఉందని గ్రామస్తులు హెచ్చరిస్తున్నారు.

తాగునీరు, సాగునీటిపై కాలుష్య ప్రభావం ఉంటుందనే ఆందోళన!

టైర్ల పరిశ్రమల నిర్వహణ వల్ల వెలువడే పొగ, దుర్వాసనతో సమీప గ్రామాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని స్థానికులు చెబుతున్నారు. పరిశ్రమల నుంచి వెలువడే వ్యర్థాలు, కాలుష్య కారకాలు భూగర్భ జలాలు, వ్యవసాయ భూములపై ఎలాంటి ప్రభావం చూపుతున్నాయో సంబంధిత అధికారులు సమగ్రంగా పరిశీలించాలని కోరుతున్నారు. గ్రామ ప్రజలకు అందుబాటులో ఉన్న తాగునీటి వనరులు కలుషితం కాకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని, సాగునీటి వనరులు, వ్యవసాయ భూముల పరిరక్షణకు ప్రత్యేక శ్రద్ధ చూపాలని విజ్ఞప్తి చేస్తున్నారు. దుర్వాసన కారణంగా ఇళ్లలో ఉండలేని పరిస్థితి ఏర్పడుతోందని, చిన్నపిల్లలు, వృద్ధులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

భారీ లారీలతో గ్రామీణ రహదారులు ధ్వంసమయ్యే ప్రమాదం!

పరిశ్రమలకు నిత్యం పాత టైర్లను తరలించే భారీ లారీల రాకపోకలతో గ్రామీణ రహదారులపై ఒత్తిడి పెరుగుతోందని ప్రజలు పేర్కొంటున్నారు. ఇప్పటికే గ్రామాలకు వెళ్లే రహదారులపై ప్రజలు, రైతులు, విద్యార్థులు నిత్యం ప్రయాణిస్తుండగా, అధిక లోడుతో వెళ్లే భారీ వాహనాలు రహదారుల భద్రతకు ముప్పుగా మారుతున్నాయని అంటున్నారు. రోడ్లు దెబ్బతింటే గ్రామ ప్రజల రాకపోకలతో పాటు రైతులు తమ వ్యవసాయ ఉత్పత్తులను తరలించుకోవడంలోనూ ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పరిశ్రమల లాభాల కోసం గ్రామ ప్రజలు రహదారుల సమస్యలను, కాలుష్య ఇబ్బందులను భరించాల్సిన పరిస్థితి ఎందుకు వస్తోందని ప్రశ్నిస్తున్నారు.

వార్తలు వచ్చినా అధికారుల్లో చలనం ఏది?

టైర్ల పరిశ్రమల వల్ల గ్రామ ప్రజలు ఎదుర్కొంటున్న దుర్వాసన, కాలుష్య సమస్యలపై గతంలోనూ పలు వార్తా కథనాలు ప్రచురితమైనప్పటికీ సంబంధిత శాఖల అధికారులు పూర్తిస్థాయిలో స్పందించకపోవడంపై ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు. పొల్యూషన్ నియంత్రణ అధికారులు పరిశ్రమలను క్షేత్రస్థాయిలో తనిఖీ చేసి కాలుష్య నియంత్రణ పరికరాలు పనిచేస్తున్నాయా? అనుమతుల ప్రకారం పరిశ్రమలు నడుస్తున్నాయా? వ్యర్థాల నిర్వహణ నిబంధనలు పాటిస్తున్నారా? అనే అంశాలను పరిశీలించాల్సిన అవసరం ఉందని పేర్కొంటున్నారు.అదేవిధంగా పోలీసులు, రవాణా



శాఖ అధికారులు అధిక లోడుతో ప్రయాణించే లారీలను తనిఖీ చేసి నిబంధనలు ఉల్లంఘించిన వాహనాలపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. గ్రామీణ రహదారులపై భారీ వాహనాల రాకపోకలను నియంత్రించడంతో పాటు పాఠశాల విద్యార్థుల భద్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని విజ్ఞప్తి చేస్తున్నారు.ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు స్పందించి ఎదురుగూడెం, మల్లేపల్లి గ్రామాల సమీపంలోని టైర్ల పరిశ్రమలపై సమగ్ర విచారణ చేపట్టాలి. ప్రజలకు తాగునీరు, సాగునీరు, స్వచ్ఛమైన గాలి, సురక్షితమైన రహదారులు అందేలా చర్యలు తీసుకోవాలి. పరిశ్రమల యాజమాన్యాలు నిబంధనలు పాటించేలా కఠినమైన పర్యవేక్షణ ఉండాలి. పరిశ్రమల అభివృద్ధి పేరుతో గ్రామ ప్రజల ఆరోగ్యం, జీవనాధారం, ప్రాణ భద్రతను ప్రమాదంలోకి నెట్టే పరిస్థితులకు అడ్డుకట్ట వేయాలని ఎదురుగూడెం, మల్లేపల్లి గ్రామస్తులు అధికారులను కోరుతున్నారు.

బస్టాండ్‌లో సమస్యల తిష్ట.. ప్రయాణికులకు ఇబ్బందులు

- నీటి సౌకర్యం కరువు.. వినియోగంలో లేని మరుగుదొడ్లు..

పరిసరాల్లో మద్యం సీసాలు







రాయికోడ్ నవంబర్ 07 (ప్రజా జ్యోతి):

మండల కేంద్రంలోని బస్టాండ్‌లో కనీస సౌకర్యాలు లేక ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.బస్టాండ్ పరిసరాలు అపరిశుభ్రంగా మారడంతో పాటు ఎక్కడ చూసినా చెత్తాచెదారం, పిచ్చిమొక్కలు దర్శనమిస్తున్నాయి.ప్రయాణికుల కోసం ఏర్పాటు చేసిన మరుగుదొడ్లు వినియోగంలో లేకపోవడంతో తీవ్ర దుర్వాసన వెదజల్లుతోందని ప్రయాణికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. బస్టాండ్‌లో తాగునీటి సౌకర్యం లేక ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారు.మరోవైపు బస్టాండ్ పరిసరాల్లో ఖాళీ మద్యం సీసాలు కనిపిస్తుండటం ఆందోళన కలిగిస్తోంది.బస్టాండ్ ప్రాంగణం అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా మారుతోందని స్థానికులు, ప్రయాణికులు ఆరోపిస్తున్నారు.నిత్యం వందలాది మంది ప్రయాణికులు రాకపోకలు సాగించే బస్టాండ్‌లో ఇలాంటి పరిస్థితులు నెలకొనడంపై అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.సంబంధిత అధికారులు వెంటనే స్పందించి బస్టాండ్‌లో తాగునీటి సౌకర్యం కల్పించాలని, మరుగుదొడ్లను మరమ్మతులు చేసి వినియోగంలోకి తీసుకురావాలని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడంతో పాటు అసాంఘిక కార్యకలాపాలకు అడ్డుకట్ట వేయాలని ప్రయాణికులు కోరుతున్నారు.

చీకట్లను పారద్రోలి ప్రతి ఇంటా ఆనందాల వెలుగులు నిండాలి..

సంగారెడ్డి జిల్లా ,నియోజవర్గ ప్రజలకు

- ఎమ్మెల్యే చింత ప్రభాకర్

దీపావళి శుభాకాంక్షలు!

సంగారెడ్డి ప్రజా జ్యోతి ప్రతినిధి:

నియోజకవర్గ ప్రజలకు దీపావళి పండుగ సందర్భంగా సంగారెడ్డి శాసనసభ్యులు చింత ప్రభాకర్ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.దీపావళి పండుగ ప్రతి ఒక్కరి జీవితాల్లో నూతన వెలుగులు నింపాలని, సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలు కలగాలని ఆకాంక్షించారు. చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా జరుపుకునే దీపావళి పండుగను ప్రజలందరూ కుటుంబ సభ్యులతో కలిసి ఆనందోత్సాహాల మధ్య, సురక్షితంగా జరుపుకోవాలని కోరారు.ప్రజల ఇళ్లలో ఆనందాల వెలుగులు నిండాలని, చింత ప్రభాకర్ ఆకాంక్షించారు.



కొండాపూర్ మండల ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు..

- పేకాట ఆడితే చర్యలు తప్పవు!- టపాసులు, బాణాసంచా కాల్చడంలో జాగ్రత్తలు పాటించాలి..

- ప్రశాంత వాతావరణంలో దీపావళి వేడుకలు జరుపుకోవాలి

- కొండాపూర్ ఎస్సై సోమేశ్వరి హెచ్చరిక



కొండాపూర్ ప్రజా జ్యోతి

కొండాపూర్ మండల ప్రజలందరికీ దీపావళి పండుగ శుభాకాంక్షలు తెలియజేస్తూ, ప్రతి ఒక్కరూ పండుగను ఆనందోత్సాహాలతో, ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని కొండాపూర్ ఎస్సై సోమేశ్వరి సూచించారు.ఈ సందర్భంగా ఎస్సై సోమేశ్వరి మాట్లాడుతూ... దీపావళి పండుగను పురస్కరించుకొని ఎవరైనా పేకాట, జూదం వంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. పండుగ పేరుతో గ్రామాల్లో పేకాట శిబిరాలు నిర్వహించినా, జూదం ఆడినా ఉపేక్షించేది లేదని స్పష్టం చేశారు.అదేవిధంగా టపాసులు, బాణాసంచా కాల్చే సమయంలో ప్రతి ఒక్కరూ తగిన జాగ్రత్తలు పాటించాలని కోరారు. చిన్నపిల్లలు టపాసులు కాల్చేటప్పుడు పెద్దలు తప్పనిసరిగా పర్యవేక్షించాలని, ప్రమాదకరమైన బాణాసంచాకు దూరంగా ఉండాలని సూచించారు. జనసంచారం ఎక్కువగా ఉండే ప్రాంతాల్లో, ఇళ్ల సమీపంలో బాణాసంచా కాల్చకుండా జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. అగ్ని ప్రమాదాలు జరగకుండా ముందస్తు జాగ్రత్తలు పాటిస్తూ, ఇతరులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పండుగ జరుపుకోవాలని కోరారు.మండలంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా ప్రజలు పోలీసులకు సహకరించాలని, శాంతిభద్రతలకు విఘాతం కలిగించే చర్యలకు పాల్పడవద్దని ఎస్సై సోమేశ్వరి సూచించారు. ప్రతి ఒక్కరూ కుటుంబ సభ్యులతో కలిసి సురక్షితంగా, సంతోషంగా దీపావళి పండుగను జరుపుకోవాలని ఆకాంక్షించారు.

దీపావళి అమావాస్య వేళ.. గోమాతకు భక్తిపూర్వక పూజలు!

సకల సంపదలు, సుఖసంతోషాలు

కలగాలని ప్రత్యేక పూజలు ..

కల్హేర్, నవంబర్ 7, ప్రజాజ్యోతి:

దీపావళి అమావాస్యను పురస్కరించుకొని కల్హేర్ మండల కేంద్రంలో గోమాత పూజలు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. భారతీయ సంస్కృతి, సంప్రదాయాల్లో గోవును సకల దేవతల స్వరూపంగా, సౌభాగ్యానికి, సిరిసంపదలకు ప్రతీకగా భావిస్తారు. ఈ పవిత్ర సంప్రదాయాన్ని కొనసాగిస్తూ భక్తులు గోమాతకు ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా గోవులకు పసుపు, కుంకుమలు అద్ది, పూలమాలలు వేసి భక్తిపూర్వకంగా పూజించారు. అనంతరం గోమాత ఆశీస్సులతో ప్రజలందరికీ ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలు, సుఖసంతోషాలు కలగాలని ప్రార్థించారు.గ్రామంలో కరువు కాటకాలు తొలగి, సకాలంలో వర్షాలు కురిసి పాడిపంటలతో రైతులు, ప్రజలు సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు. ప్రతి ఒక్కరూ ఐకమత్యం, సోదరభావంతో జీవించాలని కోరుకున్నారు.ఈ కార్యక్రమంలో వైశ్య సోదరులు ఉప్పులంచ గంగాధర్, దాచా సురేష్‌తో పాటు భక్తబృందం, మహిళలు పాల్గొన్నారు.



విశ్వభారతి లా కాలేజీలో ఘనంగా దీపావళి వేడుకలు

సంగారెడ్డి ప్రజా జ్యోతి ప్రతినిధి:

సంగారెడ్డి జిల్లా ముత్తంగిలోని విశ్వభారతి లా కాలేజీ ఆధ్వర్యంలో దీపావళి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ భవాని మాట్లాడుతూ... దీపావళి పండుగ విద్యార్థులు, ఉపాధ్యాయులు మరియు వారి కుటుంబ సభ్యుల జీవితాల్లో సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలు నింపాలని, ఆ లక్ష్మీదేవి ఆశీస్సులు అందరిపై ఎల్లప్పుడూ ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నట్లు తెలిపారు.ఈ పండుగ ప్రతి ఒక్కరి జీవితాల్లో కొత్త వెలుగులు నింపాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని దీపావళి వేడుకలను ఆనందోత్సాహాల మధ్య జరుపుకున్నారు.





బ్లింకిట్ ఫుడ్ స్టోర్‌లో నాసిరకం వస్తువుల కలకలం!

నిబంధనలకు విరుద్ధంగా వందలాది వస్తువుల నిల్వ? అనుమతులపై సిబ్బంది నుంచి సరైన సమాధానాలు కరువు!

ఆరు రకాల వస్తువులను గుర్తించిన ఫుడ్ సేఫ్టీ అధికారులు.. స్టోర్‌లో అపరిశుభ్రతపై ఆందోళన!

ఎంఆర్‌పీ ధరల పేరుతో వినియోగదారులకు బాదుడు.. అధికారుల తనిఖీలు నామమాత్రమేనా?

సంగారెడ్డి ప్రజా జ్యోతి ప్రతినిధి:

సంగారెడ్డి పట్టణంలోని బ్లింకిట్ ఫుడ్ స్టోర్‌లో ఆహార భద్రత, పరిశుభ్రత ప్రమాణాల అమలుపై తీవ్ర అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. స్టోర్‌లో నాసిరకం వస్తువులు విక్రయిస్తున్నారనే ఆరోపణలు వినియోగదారుల్లో ఆందోళన కలిగిస్తున్నాయి. శనివారం ఫుడ్ సేఫ్టీ బాధికారులు రాజేశ్వర్ వినయోగ దారుల పిర్యాదు మేరకు తనిఖీలు చేపట్టారు. ఫుడ్ ప్రోడక్ట్ స్టోరజీ బాక్స్ లల్లో అన్ని వస్తులు నాసిరకం కూరాగయాలు పాలు మిల్క్ ప్యాకేట్స్ ఏసీ స్టోరేజ్ బాక్స్ అంత అపరిశుభ్రత వస్తువులతో నిండి ఉండుటను పరిశిలనాలో తేల్చరు.వందలాది రకాల వస్తవులు నిల్వ ఉంచినప్పటికీ, వాటికి సంబంధించిన అనుమతులు, నాణ్యతా ప్రమాణాల వివరాలను సిబ్బంది సక్రమంగా చూపలేకపోయారనే విమర్శలు వినిపిస్తున్నాయి. ఫుడ్ సేఫ్టీ అధికారులు నిర్వహించిన తనిఖీల్లో ఆరు రకాల వస్తువులను గుర్తించినట్లు సమాచారం. అయితే స్టోర్‌లోని మొత్తం వస్తువుల నాణ్యత, వాటి నిల్వ విధానం, గడువు తేదీలు, అనుమతులపై సమగ్రంగా పరిశీలించారా? అన్న ప్రశ్నలు తలెత్తుతున్నాయి.మరోవైపు స్టోర్‌లో అపరిశుభ్ర వాతావరణం నెలకొన్నట్లు ఆరోపణలు వస్తున్నాయి. ఆహార పదార్థాల నిల్వలో కనీస పరిశుభ్రత ప్రమాణాలు పాటించకపోతే ప్రజల ఆరోగ్యానికి ముప్పు వాటిల్లే ప్రమాదం ఉందని వినియోగదారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.అలాగే ఎంఆర్‌పీ ధరల విషయంలోనూ వినియోగదారుల నుంచి ఫిర్యాదులు



వస్తున్నాయి. ధరల పేరుతో వినియోగదారులను దోచుకుంటున్నారనే ఆరోపణలపై సంబంధిత అధికారులు దృష్టి సారించాల్సిన అవసరం ఉంది.ఆరు వస్తువులను గుర్తించి తనిఖీలు ముగిస్తే సరిపోతుందా? వందలాది వస్తువుల నాణ్యత, అనుమతులు, నిల్వ పరిస్థితులు, ధరలపై పూర్తిస్థాయి విచారణ జరపాల్సిన బాధ్యత అధికారులపై ఉంది. తనిఖీలు కేవలం మొక్కుబడిగా కాకుండా, ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని కఠిన చర్యలు తీసుకోవాలని వినియోగదారులు డిమాండ్ చేస్తున్నారు.

మృతుడి అంత్యక్రియల్లో పాడె మోసిన బాపు మల్ శెట్టి

- బిచ్కుంద మారుతి ముదిరాజ్‌కు ఘన నివాళులు..

కుటుంబ సభ్యులకు పరామర్శ



కల్హేర్ /నారాయణఖేడ్, 7సెప్టెంబర్ ప్రజాజ్యోతి:

సిర్గాపూర్ మండలం పోచపూర్ గ్రామానికి చెందిన టీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు బిచ్కుంద మారుతి ముదిరాజ్ మృతి పట్ల నారాయణఖేడ్ నియోజకవర్గ టీఆర్ఎస్ పార్టీ ఇన్‌చార్జి బాపు మల్ శెట్టి తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. ఇటీవల ద్విచక్ర వాహనం నుంచి



కిందపడి గాయాలపాలైన మారుతి ముదిరాజ్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ శనివారం ఉదయం మృతి చెందారు.విషయం తెలుసుకున్న బాపు మల్ శెట్టి పోచపూర్ గ్రామానికి చేరుకుని మృతదేహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి, వారికి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ ధైర్యం చెప్పారు. అంత్యక్రియల్లో పాల్గొన్న ఆయన స్వయంగా పాడె మోసి మృతుడి పట్ల తనకున్న ఆత్మీయతను, కుటుంబం పట్ల అభిమానాన్ని చాటుకున్నారు.ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ పార్టీ నాయకులు సుమన్ పాటిల్, శివరాజ్, పీరప్ప, రమేష్, రాజు తదితరులు పాల్గొన్నారు.

ప్రశాంత వాతావరణంలో ముగిసిన జహీరాబాద్ మున్సిపల్ కౌన్సిల్ సమావేశం

- ఆరు ప్రధాన అంశాలకు కౌన్సిల్ సభ్యుల ఏకగ్రీవ ఆమోదం

- వార్డుల సమస్యలపై చర్చించి వివరణ ఇచ్చిన చైర్మన్, కమిషనర్

జహీరాబాద్ నవంబర్ 07(ప్రజా జ్యోతి న్యూస్)

జహీరాబాద్ మున్సిపల్ కార్యాలయంలో నిర్వహించిన మున్సిపల్ కౌన్సిల్ సభ్యుల సమావేశం ప్రశాంతమైన వాతావరణంలో సజావుగా ముగిసింది. ఈ సమావేశంలో చర్చకు వచ్చిన ఆరు ప్రధాన అంశాలకు కౌన్సిల్ సభ్యులందరూ ఆమోదం తెలపడంతో సమావేశం సానుకూల వాతావరణంలో ముగిసింది. సమావేశంలో పట్టణ అభివృద్ధి, వివిధ వార్డుల్లో నెలకొన్న సమస్యలు, ప్రజలకు అందించాల్సిన మౌలిక సదుపాయాలు తదితర అంశాలపై సభ్యులు విస్తృతంగా చర్చించారు. ముఖ్యంగా వివిధ వార్డులకు చెందిన కౌన్సిలర్లు తమ తమ ప్రాంతాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను, అభివృద్ధి పనులకు సంబంధించిన అంశాలను సమావేశంలో ప్రస్తావిస్తూ వాటి పరిష్కారానికి తీసుకోవలసిన చర్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా కౌన్సిలర్లు అడిగిన ప్రశ్నలకు, లేవనెత్తిన సమస్యలకు మున్సిపల్ చైర్మన్ మహమ్మద్ యూనుస్, మున్సిపల్ కమిషనర్ జి ప్రభాకర్ స్పందిస్తూ సంబంధిత అంశాలపై స్పష్టమైన వివరణ ఇచ్చారు. ఆయా వార్డుల్లో ఉన్న సమస్యలను పరిశీలించి, ప్రజలకు ఇబ్బందులు కలగకుండా వాటి పరిష్కారానికి అవసరమైన చర్యలు చేపట్టేందుకు అధికారు లు కృషి చేస్తారని



తెలిపారు. అలాగే పట్టణ అభివృద్ధికి సంబంధించిన పనులను ప్రణాళిక బద్ధంగా ముందుకు తీసుకెళ్లడంతో పాటు, కౌన్సిలర్లు తమ వార్డుల ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు అధికారుల దృష్టికి తీసుకు వస్తూ అభివృద్ధి కార్యక్రమాల్లో భాగస్వాము లు కావాలని ఈ సందర్భంగా చర్చించారు. అలాగే ఎల్ నినో కారణంగా ఈసారి వర్ష పాతం తక్కువగా నమోదు కావడంతో నీటి నిల్వలు, భూగర్భ జలాలు తగ్గి పోయాయి. కాబట్టి నీళ్ల వాడకంలో ఆచితూచి వ్యవహ రించాల్సిన అవసరం ఉందని అన్నారు. కౌన్సిల్ సభ్యులు తమ అభిప్రాయాలను



వెల్లడించగా, చైర్మన్, కమిషనర్ మరియు సంబంధిత అధికారులు సమగ్రంగా స్పందించి వివరణ అందించారు. అనంతరం సమావేశం లో ప్రవేశపెట్టిన ఆరు ప్రధాన అంశాలకు సభ్యులందరి ఆమోదం లభించింది.ప్రజాప్రతినిధులు, అధికారులు పరస్పర సమన్వయంతో పట్టణ అభివృద్ధికి కృషి చేయాలనే సానుకూల దృక్పథంతో సమావేశం ఎలాంటి వివాదాలు, అవాంఛ నీయ సంఘటనలకు తావు లేకుండా ప్రశాంత వాతా వరణంలో ముగిసింది.

హాస్టల్‌లో అనుమానాస్పద స్థితిలో విద్యార్థి మృతి

- సాయి కృష్ణ మృతి ఘటనపై సమగ్ర విచారణ జరిపి బాధిత కుటుంబానికి న్యాయం చేయాలి

- విద్యార్థి తల్లిదండ్రులతో కలిసి పాఠశాలను సందర్శించిన నవోదయ సిద్ధార్థ

- ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, తోటి విద్యార్థులతో వివరాల సేకరణ

- సంబంధిత పోలీసు అధికారిని కలిసి నిష్పక్షపాత విచారణ జరపాలని విజ్ఞప్తి

జహీరాబాద్, నవంబర్ 07(ప్రజా జ్యోతి. న్యూస్)

జహీరాబాద్ నియోజక వర్గంలోని హుమనాపూర్ గ్రామానికి చెందిన మెత్రి సాయి కృష్ణ బాటసింగారం మహాత్మా జ్యోతిబా ఫూలే బీసీ సంక్షేమ పాఠశాల హాస్టల్‌లో అనుమానాస్పద స్థితిలో మృతి చెందడం బాధాకరమని ఇండియన్ నేషనల్ హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్ చైర్మన్ నవోదయ సిద్ధార్థ అన్నారు. విద్యార్థి మృతి విషయం తెలుసుకున్న నవోదయ సిద్ధార్థ తన బృందంతో కలిసి శనివారం హాస్టల్‌ను సందర్శించారు. మృతుడి తల్లిదండ్రులతో కలిసి పాఠశాలకు వెళ్లి ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, తోటి విద్యార్థులతో మాట్లాడి ఘటన కు సంబంధించిన వివరాలను తెలుసు కున్నారు. విద్యార్థి మృతికి గల కారణాలపై ఆరా తీసి, ఘటనకు ముందు చోటు చేసుకున్న పరిణామాల గురించి వివరాలు సేకరించారు. అనంతరం సంబంధిత పోలీస్ ఇన్‌స్పెక్టర్ సీహెచ్.రాజును కలిసి విద్యార్థి మృతి ఘటనపై అన్ని కోణాల్లో సమగ్రంగా, నిష్పక్షపా తంగా దర్యాప్తు జరిపి వాస్తవాలను వెలికితీయాలని కోరారు. ఈ సందర్భంగా నవోదయ సిద్ధార్థ మాట్లాడుతూ.. విద్యార్థి సాయి కృష్ణ మృతి ఘటనపై ఎలాంటి



నిర్లక్ష్యం చేయ కుండా సమగ్ర విచారణ జరపాలని, మృతికి గల అసలు కారణాలను వెలుగులోకి తీసుకురావాలని అన్నారు. విద్యార్థుల భద్రత విషయంలో హాస్టల్ యాజమాన్యం, సంబంధిత అధికారులు మరింత బాధ్యతగా వ్యవహ రించాల్సిన అవసరం ఉందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, విద్యాశాఖ మంత్రి, బీసీ సంక్షేమశాఖ ఉన్నతాధి కారులు ఈ ఘటనపై తక్షణమే స్పందించాలని డిమాండ్



చేశారు. బీసీ సంక్షేమ గురుకుల పాఠశాలల కార్యదర్శి ప్రత్యేక చొరవ తీసుకొని విచారణను పర్యవేక్షించా లని కోరారు. మృతుడి కుటుంబానికి ప్రభుత్వం అండగా నిలిచి తగిన న్యాయం చేయాలని, బాధ్యులు ఎవరైనా ఉన్నట్లయితే విచారణలో తేలిన ఆధారాల ప్రకారం చట్ట పరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.